

శక్కర్‌నగర్‌లోని బస్తీ దవాఖాన వద్ద ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్



దూపల్లిలో షకీల్‌కు మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకున్న మహిళలు

# అందుబాటులో ఉంటా.. ఆదరించండి

- బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం
- ప్రలోభాలకు గుర్రై జీవితాలను పాడు చేసుకోవద్దు
- బోధన్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్

బోధన్, నవంబర్ 21: ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని, తనను ఆదరించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని బోధన్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ కోరారు. మంగళవారం బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ బస్తీ దవాఖాన వద్ద, రాకాసీపేట్ ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని అనారు. రాజకీయాలు, కుల, మతాలకు అతీతంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగుతోందని అన్నారు. పిల్లలు కడుపులో ఉన్నప్పటి నుంచే వారి సంక్షేమం కోసం తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం పలు పథకాలు అందిస్తోందన్నారు. గతంలో విద్యారంగాన్ని ప్రభుత్వాలు విస్మరిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థి వెనుక ఏటా రూ. 1.25 లక్షలు వెచ్చించి నాణ్యమైన విద్యతో పాటు, భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా కష్ట కాలంలో తాను, తన కుటుంబ సభ్యులు అందుబాటులో ఉంటూ సేవలు అందించిన విషయం అందరికీ తెలుసని ఆయన గుర్తు చేశారు. కారు గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను కోరారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన బోధన్ ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ ఆబేద్‌అలీతోపాటు ఎమ్మెల్యే షకీల్‌ను స్థానిక నాయకులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఎహెతెషాం (సోహైల్), బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్ యాదవ్, రహ్మాన్, కౌన్సిలర్లు ఇంతియాజ్, డేగావత్ ధూప్‌సింగ్ నాయక్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ఎంఏ రజాక్, మాజీ కౌన్సిలర్ ప్రభావతి, పెరిక స్వామి, నాయకులు ఎన్ఆర్ఐ బాబా, రేఖం దాస్, వసురాం నాయక్, దమ్మల్ల జ్యోతిరాజ్, మొగులన్న, వసురాం నాయక్, ఎండీ ఉస్మాన్ ఖాన్, ప్రవీణ్ జాదవ్‌తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు

రెంజల్, నవంబర్ 21: కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయ మాటలు నమ్మి ఓటర్లు మోస పోవద్దని బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్ అన్నారు. రెంజల్ మండలంలోని దూపల్లి, కళ్యాపూర్, రెంజల్, బోర్గాం, తాడ్‌బిలోలి, నీలా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ అధికారంలోకి వస్తే విద్యుత్తు, సాగు, తాగునీటి సమస్యలు ఎక్కువవుతాయని అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. బోధన్ ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపంచాలని ఓటర్లుకు అభ్యరించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు శేషుగారి భూమారెడ్డి, డాక్టర్ తెలంగాణ శంకర్, సర్పంచులు రమేశ్‌కుమార్, కాశం నిరంజని సాయిలు, పార్ధివాణి సాయిరెడ్డి, సునీతా నర్సయ్య, గౌరాజీ లలితా రాఘువేందర్‌యాదవ్, మౌలానా, గోపాల్‌రెడ్డి, రఫిక్, ఖదీర్‌ఖాన్, పార్టీ గ్రామ అధ్యక్షులు సంజీవ్, అంజయ్య, రాఘవాచారి, అనిల్, హాజీఖాన్, లక్ష్మణ్, రఘు, ఈసా, ఎండీ గఫార్, దత్తుపటేల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**షకీల్‌కు ఘన స్వాగతం**

ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన బోధన్ ఎమ్మెల్యే షకీల్‌కు గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు, యువత బైక్ ర్యాలీ, పటాకలు కాల్చుతూ, పూలు చల్లుతూ స్వాగతించారు. శివాజీ, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసిన ఎమ్మెల్యే షకీల్ గ్రామాల్లో రోడ్‌లు నిర్వహించారు.

# ఆలోచించి ఓటేయండి

- కాంగ్రెస్, బీజేపీలతో ఒరిగేదేమీ లేదు
- జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్
- బోధన్, సాలూర మండలాల్లో ప్రచారం



సాలూరాలో మాట్లాడుతున్న జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్

బోధన్ రూరల్, నవంబర్ 21: ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటువేయాలని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. మంగళవారం బోధన్, సాలూరా మండలాల్లో ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను వివరించారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మరోసారి బీఆర్ఎస్‌కు ఓటు వేసి బోధన్ ఎమ్మెల్యే షకిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మవద్దని, ఆ పార్టీలతో ఒరిగేదేమి లేదని అన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించి రైతులను రాజు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయనికి ముడు గంటల విద్యుత్ సరిపోతుందని, 10హెచ్‌పీ మోటరు బిగించాలని అనడం సిగ్గుచేటన్నారు. రైతులకు 24 గంటల కరెంట్ కావాలన్నా, ముడు గంటల కరెంట్ కావాలా ఆలోచించుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇక ముందు కూడా కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ముడోవసారి కేసీఆర్‌ను సీఎం చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ వీఆర్‌దేశాయి, ఎంపీపీ బుద్దెసావిత్రీ రాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకుడు బుద్దె రాజేశ్వర్, పార్టీ మండల అధ్యక్షుడు ధర్మయ్యగారి సంజీవ్‌కుమార్, అల్లె జనార్దన్, శివకాంత్ పటేల్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



జానకంపేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఆయేషాఫాతిమా



బోధన్ పట్టణంలోని 29వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అమ్దాపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

# జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

ఎడపల్లి, నవంబర్ 21: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు అందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి షకీల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా యాదవ్, ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, ఎడపల్లి సర్పంచ్ ఆకుల మాధవి, ఎంపీటీసీ సంజీవ్, నాయకులు జయవర్ధన్ గౌడ్, శేఖర్ రాజు, అజయ్, రాజా గౌడ్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

**బోధన్‌లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం**

శక్కర్‌నగర్, నవంబర్ 21: బోధన్ పట్టణంలోని పలు వార్డుల్లో ఆయా వార్డు నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు. 29వ వార్డులో పూజారి లింగం ఆధ్వర్యంలో ర్యాలీ, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి లింగంతోపాటు, నాయకులు మజీద్, కాళ్ల మహేందర్, నగేశ్, కేశవులు, బాదావత్ శ్రీనివాస్, సమీ పటేల్, ఫర్హాత్ పటేల్, సయ్యద్ మొయిజుద్దీన్, ప్రభు, కొండ్లెపు ప్రవీణ్, బోదు గణేశ్, షేక్ అజర్ పాల్గొన్నారు.

**బోధన్ మండలంలో..**

బోధన్ రూరల్, నవంబర్ 21: బోధన్ మండలంలోని సంగం, మినార్‌పల్లి, భవానిపేట్, ఊట్‌పల్లి, అమ్దాపూర్, బెల్లాల్ గ్రామాల్లో పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బోధన్ మండల అధ్యక్షుడు ధర్మయ్యగారి సంజీవ్‌కుమార్, కార్యదర్శి సిర్పా సుదర్శన్, నాయకులు పాల్గొన్నారు.

**నవీపేట మండలంలో ..**

నవీపేట, నవంబర్ 21: మండలంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వి.నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు ప్రచారం నిర్వహించారు. శాఖపూర్ గ్రామంలో గడపగడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను వివరించారు. నాళేశ్వర్, తుంగినీ, నిజాంపూర్, లింగాపూర్, నవీపేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తెడ్డు పోశెట్టి, నాయకులు కాడ శరత్, హన్మాండ్లు, సాయిలు, గంగాధర్, రాజన్న పాల్గొన్నారు.



నవీపేట మండలం శాఖపూర్‌లో ..

# కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే బీడీ పరిశ్రమకు గడ్డు కాలమే

**బీఆర్ఎస్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రూప్‌సింగ్**



మాట్లాడుతున్న బీఆర్ఎస్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రూప్‌సింగ్

నవీపేట, నవంబర్ 21: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే రాబోయే రోజుల్లో బీడీ పరిశ్రమ మూత పడి కార్మికుల భవిష్యత్తుకే ప్రమాదం పొంచి ఉందని బీఆర్ఎస్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రూప్‌సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో దాస్ గెస్టు హౌస్‌లో నిర్వహించిన మండల బీడీ కమీషన్ దారుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశంలో బీడీ పరిశ్రమను శాశ్వతంగా మూత వేయాలని కుట్రలు పన్నాయని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. రాష్ట్రంలో బీడీ కార్మికులతో పాటు బీడీ టేకేదారులకు సైతం పింఛన్ ఇప్పించిన ఘనత ఎమ్మెల్సీ కవితకే దక్కిందని గుర్తు చేశారు. తాను టేకేదారుల సమస్యలను ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకెళ్లి పింఛన్ మంజూరు చేయించినట్లు రూప్‌సింగ్ తెలిపారు. బీడీ కార్మికుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాలని హితువు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షకీల్‌కు మద్దతు ప్రకటిస్తూ టేకేదారులు తీర్మానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వొక్కెర్ల నర్సింగ్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తెడ్డు పోశెట్టి, నాయకులు బి. సూరిబాబు, లోకం నర్సయ్య, సుదర్శన్, టేకేదారుల సంఘం ప్రతినిధులు ప్రభుదాస్, ముల్క శివరాం, ఆడెపు గంగాధర్, గంగాకిషన్, గంగాధర్, అబ్బేశ్వర్, కిషన్, గంగాధర్, టేకేదారులు పాల్గొన్నారు.